క్లుప్తంగా

ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ పట్టణ మేరు కులస్తుల కుల గణన కొనసాగుతోందని, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని మేరు సంఘం అడహక్ కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్నావార్ రాజు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘ భవనంలో మాట్లాడారు. ఆదిలాబాద్ పట్టణ కుల గణన చేపట్టిన అనంతరం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. సమావేశంలో మేరు కులస్తులు నాందేవ్, నర్సింహులు, పరమేశ్వర్, భీమేష్, మల్లేశం పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు

ఆదిలాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడుపుతున్నాడని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో ఆదివారం నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఇచ్చోడ: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాగర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ కాలనీలో జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీటిని నిల్వ ఉంచవద్దన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కై లాస్, సుభాష్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఇంద్రవెల్లి: పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీపీ పోటే శోభాబాయి అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు ముత్నూర్ గ్రామంలో ర్యాలీ నిర్వహించి, స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీఎల్పీవో భిక్షపతిగౌడ్, సర్పంచ్‌లు కోరెంగా గాంధారి, తుమ్రం బాగుబాయి, ఈవో సంజీవ్‌రావు, కార్యదర్శి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అనిల్‌జాదవ్‌ను కలిసిన సర్పంచులు

ఇచ్చోడ: బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను ఆదివారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన నివాస గృహంలో ఇచ్చోడ మండల సర్పంచులు మర్యాద పూర్వకంగా కలిశారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఇచ్చోడ ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, సర్పంచ్‌లు ముండే పాండురంగ్, భూతి రాజేశ్వర్, పెందూర్ రమేష్, భీంరావు, విశ్వనాథ్, జగపతి, చాహకటి అభిమాన్, నర్వడే రమేష్, సాబీర్, కలీం పాల్గొన్నారు.

యశ్వంత్‌రావ్, రామస్వామికి నివాళి

ఆదిలాబాద్‌రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కుమారుడు యశ్వంత్ రావ్ అంబేద్కర్ వర్ధంతి, పెరియార్ రామస్వామి నాయకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అశోకబుద్ధ వీహార్‌లో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బౌద్ధమ సభ ఉత్తర తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపాసక ప్రజ్ఞా కుమార్ రత్నజాడే ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించారు. దయానంద్ పోటపోడే, జితేందర్ పవర్, అన్నారావు టిక్కెట్, కాంతారావు, గంగాధర్ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ చేపట్టాలి

ఎదులాపురం: రాష్ట్రంలో గొర్రెల పంపిణీ చేపట్టాలని ఉమ్మడి జిల్లా వెనుకబడిన ప్రాంతాల అణగారిన ప్రజాహక్కుల సాధన కమిటీ జిల్లా అధ్యక్షుడు నారాయణ యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం మాట్లాడారు. గొర్రెల పంపిణీ పథకం ప్రవేశపెట్టి సంవత్సరాలు గడుస్తున్నా.. ఇప్పటికీ సక్రమంగా పంపిణీ చేయలేదన్నారు.

భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాటం

ఎదులాపురం: భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందని సీపీఎం జిల్లా నాయకులు బండి దత్తాత్రి అన్నారు. ఆదివారం తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపులో భాగంగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. రిమ్స్ ఎదుట ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. అన్నమొల్ల కిరణ్, ఆశన్న, రాజేందర్, జమున పాల్గొన్నారు.

విద్యుత్ వైర్ చోరీ

ఆదిలాబాద్‌రూరల్: మావల పోలీస్‌స్టేషన్ పరిధిలోని న్యూ హౌజింగ్ బోర్డు ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న మిషన్ భగీరథ కార్యాలయ భవనంలో విద్యుత్ వైర్ చోరీకి గురైంది. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రూ.35 వేల విలువ గల వైర్‌ను ఎత్తుకెళ్లారని సూపర్‌వైజర్ కాంబ్లే రవికాంత్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు.

అనర్హులకు ఇళ్ల స్థలాలు

- గట్టుచప్పుడు కాకుండా పట్టాలు పంపిణీ
- ఎంపికలో రెవెన్యూ అధికారి లీలలు?


డిప్యూటీ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

ఇచ్చోడ: అర్హులకు దక్కాల్సిన ఇళ్ల స్థలాలు అనర్హులకు కేటాయించి రెవెన్యూ, పంచాయతీ అధికారులు వివాదానికి తెరలేపారు. అర్హులకు కాకుండా అనర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించారని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, మండల తహసీల్దార్‌లకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసినా.. అనర్హులను జాబితా నుంచి తొలగించడం లేదు. దీంతో మరోకసారి ఆందోళనకు సిద్ధమవుతున్నారు.

140 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ..

మండలంలోని అడేగామ(కె) పంచాయతీ పరిధిలోని భీమన్న గుట్ట వద్ద అడేగామ(కె)లో ఇళ్ల స్థలాల కోసం గత నెలలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో గందరగోళం ఏర్పాడటంతో వాయిదా వేశారు. మళ్లీ గ్రామసభ నిర్వహించకుండనే 144 మంది లబ్ధిదారులతో జాబితా సిద్ధం చేశారు. ఇంటి స్థలాలు కేటాయించిన వారికి గుట్టు చప్పుడు కాకుండా పట్టాలు పంపిణీ చేశారు. ఈవిషయం బయటకు రావడంతో గ్రామస్తులు కలెక్టర్, తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేశారు. అనర్హుల పేర్లను జాబితా నుంచి తొలగించాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన సైతం చేశారు.

జాబితాలో అనర్హుల పేర్లు..

పేదలకు ఇవ్వాల్సిన ఇళ్ల స్థలాల్లో అనర్హుల పేర్లు ఉండడంతో వివాదం మొదలైంది. పది ఎకరాల వ్యవసాయ భూమి ఉన్న వారికి, ఒకే ఇంట్లో ఇద్దరికి ఇంటి స్థలాలు కేటాయించడంతో ప్రజలు ఆందోళన బాట పట్టారు. దరఖాస్తులు చేసుకున్నవారికి ఇవ్వకుండా దరఖాస్తులు చేసుకొని వారికి ఎలా కేటాయించారని ప్రశ్నిస్తున్నారు. కొంత మంది వద్ద సంబంధిత అధికారి డబ్బులు తీసుకొని స్థలాలు కేటాయించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

విచారణ చేపట్టాలని డిమాండ్..

ఇళ్ల స్థలాలు అనర్హులకు కేటాయించడంపై విచారణ జరిపితే అసలు నిజాలు బయటకు వస్తాయని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈదిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. దీంతో నిజమైన లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. రెండు సార్లు కలెక్టర్‌ను కలిసి ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

లిస్టులో పేరు లేదు



గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న కానీ లిస్టులో నా పేరు లేదు. నాకు గుంటకూడా భూమిలేదు. అయినా ఇంటి స్థలం కేటాయించలేదు. భూములు, జాగాలు ఉన్న వారికి ఇంటి స్థలాలు ఇచ్చారు.

– రమణయ్య, అడేగామ(కె)

బంగ్లాలు ఉన్నవారికి ఇచ్చారు



పది ఎకరాల భూమి, డాబా బంగ్లా ఉన్న వారికి ఇంటి స్థలాలు ఇచ్చారు. ఏమి లేని వారికి ఇంటి స్థలం ఇవ్వలేదు. స్థలాలు కేటాయించిన అధికారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి.

– ప్రవీణ్, అడేగామ (కె)

విజయభేరి సభకు తరలిన నాయకులు


తరలి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు


నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇంద్రవెల్లి: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన విజయభేరి సభకు కార్యకర్తలు తరలివెళ్లారు. సభను విజయవంతం చేసి రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చహకటి మానిక్‌రావ్, సోమసే వెంకట్‌రావ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్: విజయభేరి సభకు టీపీసీసీ సభ్యుడు రాథోడ్ గణేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు తరలివెళ్లారు. నాయకులు యుసుఫ్‌ఖాన్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. సత్తార్, రాథోడ్ కార్తీక్, సకీప్‌ఖాన్, అడే మానిక్‌రావు, రమేశ్, నాందేవ్ పాల్గొన్నారు.

కైలాస్‌నగర్: హైదరాబాద్ తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి సభకు ఆదివారం కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.రేవంత్ రెడ్డి సారథ్యంలో రానున్న ఎన్నికలలో తెలంగాణాలో విజయభేరీ మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

గ్రామాల్లో 'స్వచ్ఛతాహీ సేవ'


ముఖరా(కె)లో రోడ్లు ఊడుస్తున్న సర్పంచ్

ఇచ్చోడ: మండలంలోని ముఖరా(కె)లో ఆదివారం సర్పంచ్ గాడ్గే మీనాక్షి ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా రోడ్లను శుభ్రం చేశారు. చెత్తను తొలగించి డంపింగ్ యార్డుకు తరలించారు. సర్పంచ్ మీనాక్షి మాట్లాడుతూ.. గ్రామంలో ప్లాస్టిక్ నిషేధించామన్నారు. ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ఎంపీటీసీ గాడ్గే సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేరడిగొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛతాహీ సేవ నిర్వహించారు. రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు. చెత్తచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బోథ్: మండల వ్యాప్తంగా స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం బోథ్ మండల కేంద్రంలో సర్పంచ్ సురేందర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి అంజయ్య రోడ్లను శుభ్రం చేయించారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే ప్రతిష్టించాలి

ఆదిలాబాద్: పర్యావరణహితానికి మట్టి విగ్రహాలనే ప్రతిష్టించాలని సనాతన హిందూ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ ఖత్రి అన్నారు. ఆదివారం సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌కు మట్టి వినాయక ప్రతిమను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, సత్యనారాయణ, గెడం మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: మట్టి గణపతులనే పూజించాలని ఉప సర్పంచ్ ఏలేటి దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పెద్ద హనుమాన్ ఆలయం, భగత్ సింగ్, జై శంకర్ కాలనీల్లో మట్టి గణపతులను పంపిణీ చేశారు. ప్రదీప్ సింగ్, అడెల్లు, శేఖర్, చంద్రశేఖర్, పెంట బోజన్న, నరేందర్, గోవర్ధన్, ప్రవీణ్, సాయి పాల్గొన్నారు.


మట్టి విగ్రహాన్ని అందజేస్తున్న సమితి సభ్యులు

నేడు మట్టి విగ్రహాల పంపిణీ

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సోమవారం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమితి జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి తెలిపారు. ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న హాజరవుతారని పేర్కొన్నారు.

సంక్షిప్తం..

పరామర్శ

ఉట్నూర్‌రూరల్: మండలంలోని మత్తడిగూడ గ్రామ పంచాయతీలోని సుంగుగూడ గ్రామానికి చెందిన పంద్ర నాగు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ జైవంత్‌రావు ఆదివారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గ్రామ పటేల్ సిడాం లచ్చు పటేల్, సిడాం సోనేరావు, లక్కారం ఉప సర్పంచ్ సత్తన్న, నవదీప్ ఉన్నారు.

ఆర్థిక సాయం

బోథ్: మండలంలోని సొనాల గ్రామానికి చెందిన సింగారపు చరణ్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ తుల శ్రీనివాస్ బాధితుడిని ఆదివారం పరామర్శించి, రూ. 10 వేలరు అందజేశారు.

ఇచ్చోడ: మండల కేంద్రానికి చెందిన దేగాల భీమన్న కుటుంబానికి ఆదివారం స్నేహితులు రూ. 25వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కత్తురి సతీష్, వీరచారి, లక్ష్మినివాస్, శ్యాంసుందర్, కిషోర్, ఆరీఫ్ పాల్గొన్నారు.

డివిజన్ చేసే వరకు ఉద్యమిస్తాం

బోథ్: బోథ్‌ను డివిజన్‌గా మార్చేంత వరకు ఉద్యమిస్తామని మండలవాసులు అన్నారు. డివిజన్ దీక్షలు ఆదివారానికి 64వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో అంబేద్కర్ కాలనీవాసులు కూర్చున్నారు. అంతకుముందు డప్పులతో ర్యాలీ నిర్వహించారు.

రథానికి ఘన స్వాగతం

నేరడిగొండ: కోటి హనుమాన్ చాలీసా పారాయణ రథానికి మండలంలోని భవానితండా గ్రామస్తులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని వడూర్, గంభీర్ తండా, బుద్దికొండ, లఖంపూర్, బుగ్గారాం, పట్‌పట్‌తండా, సావర్గాం, తర్లం, కుప్టి మీదుగా శోభాయాత్ర నిర్వహించారు. మండల రథయాత్ర నిర్వాహకుడు డోకురు భూమన్న, సాబ్లే సంతోష్ సింగ్, బాక్రే శేఖర్, రాథోడ్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ముగిసిన భగవత కథ

ఇచ్చోడ: మండలంలోని ముఖరా(బి)లో ఆదివారం భగవత ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ప్రధాన విధులు గుండా భజన సంకీర్తనలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ అడవ్ మారుతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపిస్తాం

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లె నానాక్ సింగ్, కొర్టికల్(బి) గ్రామ సర్పంచ్ బర్దవాల్ శ్రీనివాస్‌లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు.

రోగులకు పండ్లు పంపిణీ

బోథ్: మండలంలోని సూర్యనగర్ కాలనీకి చెందిన బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మానాల శేఖర్ తండ్రి గంగయ్య జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకటి దశరథ్, శేఖర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

భూమిపూజ

బోథ్: మండల కేంద్రంలో కొత్తకాలనీలో సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఏర్పాటుకు సర్పంచ్ సురేందర్ ఆదివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సోలంకి సత్యనారాయణ, ఇప్ప శ్రీనివాస్, రహీం, జ్ఞానేశ్వర్, రవి, సాయి, గణేష్, సుధాకర్, బుచ్చన్న, మధు, అజ్జు, రహీం, రమ్య పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

- ఎమ్మెల్యే జోగు రామన్న


ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో శ్రీకృష్ణ క్రిటికల్ కేర్ ఆస్పత్రిని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావులతో కలిసి ప్రారంభించారు. వ్యాధులతో బాధపడి ఆస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఎల్లప్పుడు ఆస్పత్రిలో అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ గొడం నగేశ్, డెయిరీ డెవలప్‌మెంట్ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి, ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ ఆడె క్రాంతికుమార్, డాక్టర్ ఆడె రజిత క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలి


ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న బుద్ధ భక్తులు

ఇంద్రవెల్లి: ప్రతిఒక్కరూ బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలని బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞకుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సమావేశం నిర్వహించారు. పెరియార్ రామస్వామి,,యశ్వంత్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్త మావనాళికి బౌద్ధ మార్గమే శరణ్యమన్నారు. అంబేద్కర్ కలలు కన్న ఆశయాల కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సోన్‌కాంబ్లే మనోహర్, వాగ్మారే కామ్‌రాజ్, కాంబ్లే దయానంద్, దుండే సంతోష్‌కుమార్, ఆనంద్‌రావ్, దయానంద్, కాంతరావ్, కాంబ్లే ఉత్తం, సావంత్ లహుదాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి


జయంతిలో పాల్గొన్న విశ్వకర్మలు


పూజలు చేస్తున్న సంఘం సభ్యులు

నేరడిగొండ: మండలంలోని విశ్వబ్రాహ్మణులు ఆదివారం విశ్వకర్మ భగవాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వడూర్, కుమారి, కుప్టి, తేజాపూర్, వాంకిడి, కుంటాల(కె) గ్రామాల్లో విశ్వకర్మ స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బేల: మండల కేంద్రంలోని శ్రీమద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వబ్రహ్మణుల సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజలు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాడేవార్ దీపక్, శ్రీపాద విజయ్, దుర్శెట్టి రాజు, ఉమేష్, రాపెల్లి శివకుమార్, మానుస్‌మారే అభయ్ పాల్గొన్నారు.

బోథ్: మండల వ్యాప్తంగా విశ్వకర్మ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పొచ్చెర, ధన్నూర్, కనుగుట్ట, మర్లపెల్లి గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో అధ్యక్షుడు రంగు రాజు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీకర్, ప్రవీణ్, రవీందర్, రూపేష్, పోహేశ్వర్, ప్రసాద్, నరేందర్, విజయ్, లక్ష్మణ్, భాస్కర్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలో ఆదివారం శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ విగ్రహాన్ని ప్రతిష్టించే ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు హాజరై పూజలు చేశారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

నేరడిగొండ: పురుగుల మందు తాగి వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని చిన్నబుగ్గారాం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు జాదవ్ అమర్‌సింగ్ (48) అనే వ్యవసాయ కూలి శనివారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. ఏప్రిల్‌లో అప్పు చేసి కూతురు పెండ్లి చేశాడు. దీంతో ఆర్థిక ఇబ్బందులు పెరగడంతో పాటు అనారోగ్యానికి గురవడంతో మద్యానికి బానిసయ్యాడు. జీవితంపై విరక్తి చెంది శ నివారం ఇంట్లో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. గమనించిన కుటుంబీకులు బోథ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయన్న తెలిపారు.

ఘనంగా విమోచన దినోత్సవం


జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న పాయల్ శంకర్


జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

ఆదిలాబాద్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించే వరకు బీజేపీ పోరాడుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. నైజాం పాలన నుంచి విముక్తి కోసం ఎందరో మంది త్యాగధనులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ విమోచన దినోత్సవాన్ని నిర్వహించడంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, చిట్యాల సుహాసిని రెడ్డి, జ్యోతి రెడ్డి, జోగు రవి, దినేష్ మతోలియా, ఆకుల ప్రవీణ్, రత్నాకర్ రెడ్డి, కృష్ణ, గొర్ల రాము పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విమోజన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగు జాతీయ జెండా ఆవిష్కరించారు. సీఎం కేసీఆర్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జాతీయ సమైక్యతా దినోత్సవంగా జరుపుకోవడం సిగ్గుచేటు అన్నారు. కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, బీజేపీ జిల్లా కార్యనిర్వహక సభ్యుడు శివకుమార్ జైస్వాల్, అడవ్ చంపత్ రావ్, రాథోడ్ భీంరావ్, ముండే రాజేశ్వర్, సంతోష్, గిరిధర్, మెస్రం జైరాం పాల్గొన్నారు.

తాంసి: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం వద్ద ఆదివారం విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, నర్సారెడ్డి, పోచ్చారెడ్డి, దారుట్ల కిషన్, అర్గుల రాములు, నాగన్న తోట ఎర్రన్న పాల్గొన్నారు.

బేల: మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో జాతీయ జెండాను గొల్ల, కురుమ సంఘం నాయకులు నిపుంగే ఆనంద్‌రావు ఆవిష్కరించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ వక్త కొమురయ్య తెలంగాణ విమోచన దినోత్సవం చరిత్రను వివరించారు. కార్యక్రమంలో మాడవార్ హరిష్, బర్కాడే రాము, ఓం ప్రకాష్, గుండవార్ శ్రీనివాస్, రాపెల్లి శివకుమార్, కృష్ణకుమార్, బోనిగివార్ గణేశ్, ఉప్పల నారాయణ, గేడాం ప్రవీణ్, పాల్కట్ సంజయ్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ జెండాలు ఎగురవేసి నినాదాలు చేశారు. ఆయా పార్టీ నాయకులు కందుకూరి రమేశ్, కొండేరి రమేశ్, సాడిగే రాజ్‌గోపాల్ పాల్గొన్నారు.


బేలలో..

బోథ్: మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ బస్టాండ్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జక్కుల వెంకటేశ్, చాబంతుల క్రిష్ణ, లాడేవార్ తుకారాం, మానాల శేఖర్, బోరె రవీందర్, బారె భోజన్న, వోట్కర్ రోహిత్, రాజన్న, సాయిరెడ్డి పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి'


మాట్లాడుతున్న గణేశ్ రాథోడ్

ఉట్నూర్‌రూరల్: ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాథోడ్ గణేశ్ అన్నారు. ఆదివారం ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. ఏజెన్సీలో 317 జీవో రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలన్నారు. జీపీఎఫ్ నిధులు, మధ్యాహ్న భోజన నిధులు విడుదల చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఆడే ప్రకాశ్, ఉపాధ్యక్షుడు ఆడే జవీందర్, జాదవ్ రవీందర్, రామారావు, రాజేశ్వర్, గోపాల్ పాల్గొన్నారు.